
# నవతరం
నేటితరం కోసం...

పబ్లిష్ : హైదరాబాద్   సంపుటి : 11   సంచిక : 273   ఆదివారం 01 -2-2026   పేజీలు : 8   వెల : 5-00


# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు



హైదరాబాద్ **నవతరం**

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మాకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి

## కుప్పంలో 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ

గిన్నిస్ రికార్డుకెక్కిన కార్యక్రమం
సైకిల్‌పై ప్రజావేదిక వద్దకు చేరిక




చిత్తూరు,జనవరి31(ఆర్ఎన్ఎ):
కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబురెండో రోజు పర్యటన కొనసాగింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం

మిగతా 2లో

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

- అధునిక టెక్నాలజీతో సమర్థంగా విధులు
- రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడి




2లో

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్,**నవతరం**
:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం

మిగతా 2లో

## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



హైదరాబాద్, **నవతరం**
: మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ

మిగతా 2లో

## బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు

- రష్యన్ అమ్మాయితలో సంబంధాలు
- ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వెల్లడి
- తీవ్రంగా ఖండించిన బిల్‌గేట్స్ బృందం



వివరాలు 2లో

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

- ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు
- ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్



2లో



## గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

- పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి
- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట
- 2036 ఒలింపిక్స్ నాటికి విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్,**నవతరం**
వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు.

మిగతా 2లో

# బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు

న్యూయార్క్,జనవరి31 మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు సంబంధించి ఓ సంచలన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రష్యన్ అమ్మాయిలతో బిల్‌గేట్స్‌కు లైంగిక సంబంధాలు ఉన్నాయని, అందువల్లే ఆయన సుఖ వ్యాధుల బారిన పడ్డారనే ఆరోపణ బయటకు వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోన్న ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం విచారణకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2013లో తనకు తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో ఎప్‌స్టీన్ ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. రష్యా అమ్మాయిలతో గేట్స్ శృంగార సంబంధాలు సాగించారని, ఫలితంగా ఆయన లైంగిక వ్యాధుల బారిన పడ్డారని ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఆ విషయం బయట పడకుండా ఉండడం కోసం తన భార్య మిలిందాకు గేట్స్ రహస్యంగా యాంటీబయాటిక్స్ ఇవ్వాలనుకున్నారని, తనను ఆ మాత్రలు అడిగారని ఎప్‌స్టీన్ తెలిపారు. ఆ తర్వాత తనతో స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నారని కూడా అదే మెయిల్‌లో ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని ఆరోపణలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని, తనతో స్నేహం కొనసాగించకపోవడం వల్లే ఎప్‌స్టీన్ నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొంది. అంతేకాదు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు సంబంధించిన అంశాలు కూడా ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో ఉన్నాయి. వర్జిన్ దీవులలోని తన ఐల్యాండ్‌ను సందర్శించాలని తాను మస్క్‌ను ఆహ్వానించానని, అయితే తన ఆహ్వానాన్ని మస్క్ పలుసార్లు తిరస్కరించారని కూడా ఎప్‌స్టీన్ పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి



విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలేట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

(మొదటి పేజీ (తరువాయి)

రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

(మొదటి పేజీ (తరువాయి)

చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు.'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు.నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం.

# కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

(మొదటి పేజీ (తరువాయి)

దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

# రూ.1.07 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన

నెల్లూరు,నవరి31 జిల్లా అభివృద్ధికి మరో అడుగు పడింది. నెల్లూరులో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. గరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

# మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

ములుగు,జనవరి31 అదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ పుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్ట్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించందన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. 1996లో తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చా యన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యా మ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పొయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలిం చేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.

# నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

న్యూఢిల్లీ,జనవరి31 కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు



ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపం చ ఆర్థిక మంద గమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు.

# కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ




ముఖ్యమంత్రి మాట్లాడారు. నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్.. పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటేశారు.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం అని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 3 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన బిజీబిజీగా సాగుతోంది. రెండో రోజు శనివారం ఉదయం కడపల్లిలోని తన నివాసంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు గుడిపల్లి మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. ఆ తర్వాత 11:00 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిసి మోడల్ స్కూల్ సమీపంలో 'ఈ-సైకిల్ పంపిణీ-గిన్నిస్ వరల్డ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. తుమ్మిసి వద్ద జరిగే బహిరంగ సభ కార్యక్రమం వేదిక వరకు కిలోమీటర్ మేర ఈ-సైకిల్‌పై చంద్రబాబు వెళ్లారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ కంపెనీల స్టాళ్లను ఆయన పరిశీలించారు.చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం కుప్పం నుంచి రాజధాని అమరావతికి బయల్దేరనున్నారు.

# ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ హైడ్రా తనిఖీలు

## - జీహెచ్ ఎంసీతో పాటు ఇతర విభాగాలతో సంయుక్తంగా చర్యలు

## 6 షాపులను సీజ్ చేసిన అధికారులు











హైదరాబాద్, నవతరం: అగ్ని ప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీపై రెండో రోజూ శుక్రవారం కూడా తనిఖీలు కొనసాగాయి. బల్దియా, హైడ్రా, ఫైర్, విద్యుత్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఫైర్ నిబంధనలను పట్టించుకోకుండా షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారు. సెల్లార్లను గోదాములుగా మార్చడాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. కెమికల్, పెయింట్ డబ్బాలు నిలువ ఉంచడం, ఫర్నీచర్ తయారీ సామగ్రితో పరిసరాలు నిండి ఉండడాన్ని అధికారులు గమనించారు. భవన అనుమతులు, ఫైర్ ధ్రువీకరణ పత్రాలు(ఫైర్ ఎన్‌వోసీలు) లేకపోవడాన్ని పలు భవనాల్లో గుర్తించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మానవ ప్రమేయం లేకుండా.. ఆటోమేటిక్‌గా పని చేసే వాటర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు లేకపోవడం.. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కానరాని పరిస్థితుల నేపథ్యంలో నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 6 షాపులను అధికారులు సీజ్ చేశారు. షాపులుంటున్న భవనాలను గోదాములుగా మార్చరాదని చెబుతూ వస్తోంది. గోదాములు వేరే చోట పెట్టుకుని.. షాపుల్లో ఫర్నీచర్ ప్రదర్శన, అమ్మకాలు మాత్రమే ఉండేలా చూడాలని హైడ్రా చెబుతూ వస్తోంది.

6 ఫర్నీచర్ షాపులను సీజ్ చేసిన అధికారులు

గచ్చిబౌలిలోని లుకింగ్ గుడ్ ఫర్నీచర్ షాప్ బిల్డింగ్ ను అధికారులు సీజ్ చేసిన అధికారులు. సెల్లార్లలో అగ్నిప్రమాదానికి ఆస్కారం ఉండే నిలువలు ఉంచినట్టు నిర్ధారించారు. పెయింట్ డబ్బులు, పరుపులు, బ్యాటరీలు, పెద్ద మొత్తంలో నిలువ ఉంచినట్టు గుర్తించారు. అనుమతి లేని భవనం తోడు ఫైర్ అనుమతులు కూడా లేని పరిస్థితి. సెల్లార్ల ర్యాంపులు మూసేసి స్టాక్ తో నింపినట్టు గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఇదే పరిస్థితి కొంపల్లి క్రాస్ రోడ్స్ లోని అను ఫర్నీచర్ షో రూంలో కూడా నెలకొంది. కూకట్‌పల్లితో పాటు అత్తాపూర్‌లోని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేలో ఉన్న రోయల్ ఓక్ ఫర్నీచర్ షాపులు కూడా నిలువలు ప్రమాదకరంగా సెల్లార్లలో నింపేయడంతో అధికారులు సీజ్ చేశారు. ఉప్పల్ నాగోల్‌లోని బంటియా ఫర్నీచర్ షోరూం, నాచారంలోని అను ఫర్నీచర్ షోరూంను సీజ్ చేసి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ షాపుల పరిసరాలు ఫైర్ సేఫ్టీ లేని ప్రాంతంగా పేర్కొంటూ బోర్డులు పెట్టారు.

# అవినీతిపై సింహస్వప్నం.. ప్రజా బలం నమ్ముకుని బరిలోకి

- 22వ వార్డు అభ్యర్థిగా తగరం అక్కులయ్య!
- ఆధార్ పార్టీ తరఫున వార్డు కౌన్సిలర్ గా నామినేషన్
- గతంలో వివిధ ప్రభుత్వ శాఖలలో జరిగిన అన్యాయాలను అక్రమాలను సాక్షాధారాలతో బయటపెట్టిన ఘనత ఆయనది





అశ్వారావుపేట, నవతరం ప్రతినిధి:
అశ్వారావుపేట మున్సిపాలిటీ 22వ వార్డు రాజకీయం ఆసక్తికర మలుపు తిరిగింది. నిత్యం ప్రజా సమస్యలపై గొంతెత్తుతూ, ప్రభుత్వ శాఖల్లోని లోపాలను ఎండగట్టే తగరం అక్కులయ్య ఆధార్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ధనబలం, అంగబలం ఉన్న నేతల మధ్య, కేవలం "ప్రజా బలం" మరియు "నైతికత" ఆయుధాలుగా ఆయన ఎన్నికల బరిలోకి దిగారు.

**అవినీతి అధికారుల గుండెల్లో నిద్ర..**

తగరం అక్కులయ్యకు సామాన్య అభ్యర్థిగా కాకుండా, ఒక పోరాట సైనికుడిగా స్థానికంగా మంచి గుర్తింపు ఉంది. గతంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో జరిగిన అన్యాయాలను, అక్రమాలను సాక్ష్యాధారాలతో బయటపెట్టిన ఘనత ఆయనది. తన పోరాటాల ద్వారా ఎంతో మంది అవినీతి అధికారుల అసలు స్వరూపాన్ని బయటపెట్టి, వారు విధుల నుండి తొలగిపోయేలా చేసిన ట్రాక్ రికార్డ్ ఆయన సొంతం.

**పేదరికం నుండి ప్రజా సేవకు..**

ఆర్థికంగా వెనుకబడిన వర్గానికి చెందిన అక్కులయ్య, పేదవాడి కష్టాన్ని ప్రత్యక్షంగా అనుభవించిన వ్యక్తి. "నాకు రాజకీయ బలం లేదు, పంపిణీ చేయడానికి ధనబలం అంతకన్నా లేదు. కానీ, నేను చేసిన పోరాటాలను చూసిన ప్రజల ఆశీస్సులు నాకు ఉన్నాయి. అదే నన్ను గెలిపిస్తుంది" అని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

**లక్ష్యం: 22వ వార్డు సమూల మార్పు**

గెలిచిన తర్వాత కూడా పాత పద్ధతుల్లోనే పాలన కొనసాగించే నాయకులకు భిన్నంగా, 22వ వార్డులో విప్లవాత్మక మార్పులు తేవడమే తన లక్ష్యమని అక్కులయ్య తెలిపారు.
ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటం.వార్డు నిధుల్లో ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా పారదర్శకత పాటించడం.
అధికారుల జవాబుదారీతనాన్ని పెంచి, సామాన్యుడికి గౌరవం దక్కేలా చేయడం.
ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న అభిమానులు, "అవినీతి రహిత పాలన కావాలంటే అక్కులయ్యను గెలిపిం చుకోవాలి" అంటూ నినదించారు. అశ్వరావుపేట రాజకీయాల్లో ఈ సామాన్యుడి పోరాటం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో వేచి చూడాలి.


# దొంగతనం కేసును ఛేదించిన జూబ్లీహిల్స్ పోలీసులు

## ఇద్దరు నిందితుల అరెస్ట్, భారీగా బంగారం, నగదు స్వాధీనం

హైదరాబాద్, నవతరం: జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఇంట్లో పనిచేసే పనిమనిషి తన బంధువుతో కలిసి చేసిన ఈ దొంగతనంలో సుమారు 429 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురవ్వగా, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసి, వారి నుండి 178.32 గ్రాముల బంగారం, వెండి వస్తువులు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.
కేసు వివరాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 2 లోని సాయి కృష్ణ రెసిడెన్సీలో నివసించే ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ ఎస్.ఎల్.ఎస్. మహిత ఇంట్లో గత కొంతకాలంగా బంగారం మాయమవుతోంది. దీనిపై అనుమానం వచ్చిన ఆమె జనవరి 21న జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన క్రైమ్ టీమ్, విశ్వసనీయ సమాచారం మేరకు జనవరి 30 సాయంత్రం యూసఫ్ గూడలోని శ్రీ కృష్ణ నగర్ వద్ద నిందితులు విశాఖపట్నం పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.
నిందితుల వివరాలు:
లి ౼ా-1) జుత్తుక దుర్గ భవాని (32): ఫిర్యాదుదారుని ఇంట్లో పనిమనిషి. (తూర్పుగోదావరి జిల్లా వాసి).
లి ౼ా-2) జుత్తుక పాపారావు (27): ౼ా-1 కి వరుసకు తమ్ముడు. వృత్తిరీత్యా రైతు. నేరానికి కారణం: వీరిద్దరూ వివాహం చేసుకుని భవిష్యత్తులో స్థిరపడాలనే ఉద్దేశంతో, సులభంగా డబ్బు సంపాదించాలని ఈ చోరీకి పాల్పడ్డారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

1. బంగారు ఆభరణాలు: సుమారు 178.32 గ్రాములు.
2. వెండి వస్తువులు: 121.0 గ్రాములు.
3. నగదు: రూ. 5,00,000/- (లిక్విడ్ క్యాష్).
4. బ్యాంక్ నిల్వలు: నిందితుల ఖాతాల్లో ఉన్న సుమారు రూ. 1,98,000/- నగదును పోలీసులు గుర్తించి, ఖాతాలను స్తంభింపజేసే (ఫ్రీజింగ్) ప్రక్రియను చేపట్టారు.




## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ అధికారినని బెదిరించి రూ.లక్షల్లో వసూలు...



ఎంఎం:సైబర్ క్రైం పోలీసు అధికారినంటూ సోషల్ మీడియా వేదికగా అమాయకులను బెదిరించి నగదు వసూళ్లకు పాల్పడుతున్న జాలా సాయి రామ్‌రెడ్డి అనే యువకుడిని గురువారం ఎస్సార్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు వివిధ రాష్ట్రాలకు చెందిన 44 మంది వద్ద రూ.లక్షల్లో వసూలు చేసినట్లు గుర్తించారు.ఎస్సార్‌నగర్ ఏసీపీ ఎస్.వి.రాఘవేంద్రరావు కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా పులిగిల్ల పరకాలకు చెందిన సాయి రామ్‌రెడ్డి కరీంనగర్‌లో నివాసముంటున్నాడు. షేర్‌చాట్‌లో మహిళల పేరిట నకిలీ ఖాతాలను సృష్టించేవాడు. వాటితో అమాయకులతో పరిచయం పెంచుకుని వారి ఫోన్ నంబర్లను సేకరించేవాడు. తర్వాత తాను సైబర్ పోలీసు అధికారినంటూ వారికి ఫోన్ చేసేవాడు. 'మీరు అసభ్య, ఆన్‌లైన్ కార్యకలాపాల్లో పాల్గొన్నారని బెదిరించేవాడు. కేసు నమోదు చేయాల్సి వస్తుందని భయపెట్టేవాడు. జరిమానా పేరిట యూపీఐ ఖాతాల్లోకి బాధితుల నుంచి నగదు జమ చేయించుకునే వాడు. ఇటీవల ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థిని బెదిరించి రూ.97,540 వసూలు చేశాడు. బాధితుడు జాతీయ సైబర్ క్రైం పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సాంకేతికతను వినియోగించి నిందితుడిని పట్టుకున్నారు. మరికొందరితో కలిసి అతను అనేక సిమ్‌కార్డులు, మొబైల్ ఫోన్లు, బ్యాంకు ఖాతాలు, యూపీఐ స్కానర్లు ఉపయోగించి మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

## రహదారి ఆక్రమణలను తొలగించిన హైడ్రా

**ఊపిరి పీల్చుకున్నశబరి హిల్స్ లే ఔట్ యజమానులు**




హైదరాబాద్, నవతరం: రంగరెడ్డి జిల్లా అబ్దుల్‌పూర్‌మెట్ మండలం పెద్దంబర్‌పేట విలేజ్‌లో ఓ లే ఔట్‌లోకి చొరబడి రహదారులను ఆక్రమించేసి నిర్మించిన ప్రహరీని హైడ్రా గురువారం తొలగించింది. 265 సర్వే నంబరులో 278 ప్లాట్లతో శబరిహిల్స్ పేరిట లే ఐట్ వేశారు. ఈ లే ఔట్‌కు ఆనుకుని 346 సర్వే నంబరులో ఎకరం భూమి కొన్న వ్యక్తి లే ఔట్‌లోకి జరిగి 20 ప్లాట్ల మేర ఆక్రమించారు. తన స్థలంలోంచి నాలా వెళ్తోందని చెబుతూ.. ఈ స్థలం తనదంటూ ఆక్రమణకు పాల్పడ్డాడు. ఈ ఆక్రమణతో తమ ప్లాట్లతో పాటు.. లే ఔట్‌లోకి వెళ్లే దారి కూడా బంద్ అయ్యిందని శబరి హిల్స్ లేఔట్ ప్లాట్ల యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు హైడ్రా విచారణ చేపట్టింది. ఇరుపక్షాల సమక్షంలో ఏడీ సర్వేతో హద్దులను నిర్ధారించింది. లే ఔట్‌లోకి 4 వేల గజాల వవరకూ జరిగినట్టు నిర్ధారించుకుని.. అందులోని రహదారులకు ఆటంకంగా ఉన్న ప్రహరీలను హైడ్రా గురువారం తొలగించింది. దీంతో శబరిహిల్స్ లే ఔట్ నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఫలక్‌నుమాలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి, ఆరుగురు అరెస్ట్



హైదరాబాద్, నవతరం: ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్జదుల్లా బాగ్ ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న తీన్ పత్తీ (పేకాట) స్థావరంపై పోలీసులు శనివారం రాత్రి మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అమ్జదుల్లాబాగ్, ఫాతిమా నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఫలక్‌నుమా పోలీసులు జనవరి 30 రాత్రి 7:20 గంటల సమయంలో ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. మహమ్మద్ బాబా, మహమ్మద్ చాంద్, ఖాదర్ అలీ, మహమ్మద్ మెహబూబ్, చాంద్ పాషా మరియు షేక్ రషీద్. వీరంతా ఫాతిమా నగర్ నివాసితులుగా గుర్తించారు. స్వాధీనం చేసుకున్నవి: నిందితుల వద్ద నుండి రూ. 9,960/- నగదు మరియు ఒక సెట్ పేకముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహమ్మద్ బాబా ఈ పేకాట స్థావరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. చట్టపరమైన చర్యలు:నిందితులపై ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 51/2026, సెక్షన్ 3, 4 (తెలంగాణ గేమింగ్ యాక్ట్) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా పోలీసులు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ వీ చిల్లర రాజకీయాలు

- కాంగ్రెస్ సర్కార్ కి రోజులు దగ్గర పడ్డాయి
- కెసిఆర్ కి నోటీసులు ఇవ్వడం అన్యాయం
- తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి కెసిఆర్
- పదేళ్లలో కెసిఆర్ అభివృద్ధి చేసి చూపించారు
- కాంగ్రెస్ కి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో వేధింపులు
- ఇది ముమ్మాటికీ కక్ష సాధింపే
- ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట
- రేవంత్ సర్కార్ పై పోరాటం ఆగదు
- శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం

శేరిలింగంపల్లి, నవతరం: కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని వెల్లడించారు. సీఎం ?రేవంత్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర డ్రామాలు మానాలని సూచిం చారు. ప్రజలకిచ్చిన హామీలు, పరిపాలన పై దృష్టి పెడితే మంచిదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బొగ్గు కుంభకోణం, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేని తమ అసమర్థతను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్నదన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. పోలీసులు ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. చావు నోట్లో తలబెట్టి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ లీడర్ కేసీఆర్ అన్నారు. అలాంటి నాయకుడికి అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం... రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేదని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. పోలీసులు చట్ట ప్రకారం



పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే స్కాంలు రోజుకొటి బయట కి వస్తున్నాయన్నారు. నోటీసులతో వచ్చేది.. పోయేది ఏమి లేదని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# బీజేపీకి 'ఛీఫ్సెక్యూరిటీ ఆఫీసర్'లా కనిపిస్తున్నారు

- మోడీని గానీ, కేంద్రాన్ని గానీ విమర్శిస్తే టీడీపీ ఎంపీలు ఎదురుదాడి చేయాలట
- సొంత పార్టీ ఎంపీ, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని జాతీయ మీడియా ఏకిపారేస్తుంటే వెనకేసుకొచ్చే దిక్కు లేదు
- మోడీ గారికి ఏ అపనింద రాకుండా చూడటం మాత్రం లోకేష్ కు పరమ పవిత్రమైన డ్యూటీ అయిపోయింది..!
- అసలు ఈ బీజేపీ భజన వెనుక లోకేష్ లోపల ఎంత భయం గూడు కట్టు కుందో...!
- ఈ నిర్ణయం చూస్తేనే అర్థమవుతోంది.
- బీజేపీ అంటేలోకేష్‌కు ఎందుకంత భయం...?
- ఈ ప్రశ్నకు సమాధానం ఆయన వేస్తున్నఅడుగుల్లోనే ఉంది...!

నవతరం: హైదరాబాద్: అటు కూటమిలో పవన్ కళ్యాణ్‌కు మోడీ,అమిత్ షా ఇస్తున్న ప్రాధాన్యత చూసి లోకేష్ లోపల 'ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్' మొదలైనట్టుంది. పవన్ గారు మోడీకి ఆత్మబంధువు అయితే, నేను 'అంగరక్షకుడిని' అని నిరూపించుకోవడానికి ఆయన తెగ తాపత్రయ పడుతున్నారు. కానీ డబల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి పరుగులు పెట్టిస్తాము దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి రాష్ట్రముగా నిరూపిస్తాము అని ఎన్నికల హామీలను మరియు తదనంతరం చెప్పిన మాటలన్నీ గాలికి వదిలేసినట్లేనా....! కూటమిసర్కారు నేతలకు రాష్ట్ర ప్రయోజనాల కంటే వారి స్వప్రయోజనాలు వారి మనుగడ కేంద్ర ఆశీర్వాదమే ముఖ్యమైనట్టుంది వీరి తీరు....!మరోవైపు, జగన్‌తో బీజేపీ అప్రకటిత స్నేహం చూసి లోకేష్‌కు వణుకు పుడుతోంది. ఆధార్ రహితమైన కుట్రపూరిత జగన్ మీద కేసులు గాలికి వదిలేసి, ఆయన మద్దతును బీజేపీ ఎంజాయ్ చేస్తుంటే....!.. "సార్..జగన్ పనికిరాడు, మీకోసం మేమే కొట్లాడతాం" అని చెప్పుకోవడానికి లోకేష్ ఈ బానిసత్వాన్ని ఎంచుకున్నారు. ఇది వ్యూహం కాదు, కేవలం అస్తిత్వ భయం వల్ల వచ్చిన లొంగుబాటు.మరి ఇంత భజన చేస్తున్న లోకేష్‌కి బీజేపీ నుంచి ఏమైనా దక్కుతుందా అంటే అదీ లేదు. ఏపీ మేనిఫెస్టోను బీజేపీ ఓన్ చేసుకోదు, ఏదేమైనా టిడిపి వాజ్ పాయ్ జీ సమయ ములోనూ,ప్రధాని మోడీజీ ప్రధానిగాను మిత్రపక్షముగానే ఉండి ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక నిధుల ఊసు ఎత్తదు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సమస్య అనుక్షణంసంది గ్ధంగానే ఉన్నది దానిని పరిష్కరించి పరిస్థితి నేటికీ లేదు. విశాఖపట్నం రైల్వే జోన్ సంపాదన లేని జోన్,మాత్రమే జోన్ మన ప్రాంత లాభాలను ఒరిస్సాకుకట్టబెట్టే విధంగా నున్నది.కానీ వాళ్ళ కోసం మాత్రం తమ్ముళ్లు పార్లమెంట్‌లో గొంతులు చించుకోవాలట. ఇది ఎలా ఉందంటే.. "ఇంట్లో తల్లికి అన్నం లేదు కానీ, వీధిలో పెద్దమ్మకు పట్టుచీర పెడతా" అన్న చందంగా ఉంది. లోకేష్ తన రాజకీయ మనుగడ కోసం ఆర్ఎస్ఎస్ పెద్దల చుట్టూ తిరగడం, బీజేపీకి రక్షణ కవచంలా ఉంటానని హామీ ఇవ్వడం చూస్తుంటే ఆయనకు తన సొంత బలం మీద నమ్మకం పోయిందని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో జూనియర్ ఎన్టీఆర్‌ను బీజేపీ ఎక్కడ అస్త్రంగా వాడుతుందో అన్న టెన్షన్‌లో, ఇప్పుడే ఢిల్లీ పెద్దల కాళ్ల దగ్గర సాష్టాంగ పడిపోతున్నారు చినబాబు. చంద్రబాబు తన అనుభవంతో బీజేపీని మేనేజ్ చేయగలరు, కానీ లోకేష్‌కు ఆ సత్తా లేక "నేను కూడా మీ మనిషినే సార్" అని మార్కులు కొట్టేయాలని చూడటం హాస్యాస్పదం. ప్రాంతీయ పార్టీ ఉనికిని కాపాడాల్సింది పోయి, జాతీయ పార్టీ కాళ్ళ కింద పార్టీని తాకట్టు పెట్టడం ఏ రకమైన రాజకీయాలో లోకేష్‌కే తెలియాలి. చివరికి, ఈ తాపత్రయం లోకేష్‌కి 'శ్రీరామరక్ష' అవుతుందో లేక టీడీపీ జెండాను కాషాయం రంగులోకి మార్చేస్తుందో కాలమే తేల్చాలి. మోడీ గారిని కాపాడటానికి తన ఎంపీలకు ఇస్తున్న ఈ ట్రైనింగ్ చూస్తుంటే, త్వరలో టీడీపీ ఎంపీలు సైకిల్ మీద కాకుండా కమలం పువ్వును పట్టుకుని తిరుగుతారేమో అని తమ్ముళ్లే విస్తుపోతున్నారు. మిత్రధర్మం పేరుతో



లోకేష్ చేస్తున్న ఈ అతి, భవిష్యత్తులో పార్టీని బీజేపీలో కలిపేసే ప్రమాదాన్ని సూచిస్తోంది. సొంత గొంతుకను పోగొట్టుకుని, బీజేపీకి ఊడిగం చేయడం వల్ల వచ్చే పొలిటికల్ మైలేజీ సున్నా అని లోకేష్ ఎప్పుడు గ్రహిస్తారో....! ఏదేమైనా నేటి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడుతూ అభివృద్ధి చెందేందుకు మిత్రపక్షమైన కేంద్ర పాలనకు అత్యవసరమైన సంఖ్యా బలం కలిగిన ఏపీ కూటమి సర్కారు, టిడిపి జనసేన ల వారు కేంద్రం నుండి పూర్తి సహాయ సహకారాలు పొందగలిగే విధంగాలేదన్నదిసుస్పష్ట ము. ఈమైత్రి కేవలం మనుగడ కోసమేనాఅన్న సంధాన ఉన్నదిఅనుకు అతిశయోక్తి లేదు.

(ప్రొఫెసర్ నాగేశ్వరరావుగారు సౌజన్యముతో)

# ప్రగతి పథం... సాధనతోనే సాధ్యం

అర్హత లేని
అల్పులు చేసే
ఆరోపణల హోరులో...
ఆధారహీన అపనిందల
అపశబ్దాల జోరులో...
ఓ మిత్రమా ! నా ప్రియ నేస్తమా
నీ మనసున ఈ "వేదన" లేల..?
కాంతికిరణాలతో చీకటిని చీల్చే
ఉదయభానుడు "రోదించునా..?రక్త
సంబంధాల విలువనెరుగని
మమకార శూన్యుల స్నేహానికి...
అనుబంధాల మాధుర్యం
తెలియని అల్పమతుల స్వార్థానికి...
కన్నీటి ధారలతో ఈ "రోదన" లేల..?
రాలే ఆకులకై...వసంతం
శోకించునా..?
దివిటీ పట్టి ఎదుటివారి
దోషాలను వెతికేవారికి..
మనుషుల మనసులోని
మమతను తూలనాడేవారికి..
సాటి మనిషిని గౌరవించని
సంస్కార హీనులకు..
నీ నిజాయితీ
నిరూపించే ఈ "వివరణ" లేల..?
మొరిగే కుక్కలకు
కోకిలగానం వినిపించనేల..?
నిరంతరం ప్రవాహానికి
అడ్డుపడే రాళ్లకు ప్రశంసలేల..?
అర్థం చేసుకోలేని
ఆ అంధకార హృదయాలతో..
విలువైన సమయం వృథాచేసే
మూర్ఖపు పంతాలకు
ముగింపులేని ఈ "వాదనలేల"?
చెవిటివాని
ముందు...శంఖానాదాలేల?
నిర్దిష్టమైన
లక్ష్యమనే కరదీపిక లేక
పకడ్బందీ ప్రణాళిక లేక
ప్రణాళికాబద్ధమైన కృషి లేక
నిశ్చలమైన గమ్యమనే
విజయతీరం చేరుట సాధ్యమా?
నిరంతర 'సాధన' లేక సిద్ధించదేదీ
సత్సంకల్పమే విజయానికి చిరునామా!
కృషి ఉంటేనే మనుషుల -
ఋషులౌతారు మహాపురుషులౌతారు



మహాత్ములౌతారు....మహర్షు"లౌతారు

లిపోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్‌లి

# మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

## రోగుల బంధువుల ఆందోళన












కుత్బుల్లాపూర్, నవతరం: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సూరారం లో గల మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తమ ఇష్టానుసారం వైద్యం అందిస్తున్నారని, కనీసం రోగులను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తిన్నారు. సమయపాలన పక్కన పెట్టి సరదాలు చేస్తున్నారని, కేవలం డిశ్చార్జ్ సమ్మరీ ఇవ్వడానికి గంటలతరబడి ఎదురుచూడాల్సి వస్తుందని రోగుల బంధువులు అసహనం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌కు గట్టి షాక్

**గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి కీలక నాయకుల చేరిక**





గుమ్మడిదల మున్సిపాలిటీ, నవతరం: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి పాటి మాజీ వార్డ్ మెంబర్ జైపాల్, ప్రముఖ నాయకులు రఘుపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, నిఖిల్ రెడ్డి, అలాగే వీరన్నగూడెం గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గణేష్, చంద్రశేఖర్ తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలు, పారదర్శక పాలన పట్ల నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరామని నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో గుమ్మడిదల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరో గట్టు ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నాయకుడు అంజిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అంజిరెడ్డిని ఘనంగా స్వాగతించారు.



రాష్ట్రవ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా నెల రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్ స్మైల్- ××× కార్యక్రమం ద్వారా 5,582 మంది చిన్నారులకు విముక్తి కల్పించినట్లు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ాాణ+ూా చారుసిన్హా ఞూా తెలిపారు. రక్షించిన వారిలో 4,978 మంది చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు చేర్చగా, ఆశ్రయం లేని 604 మందిని రక్షణ గృహాలకు తరలించారు.

- నవతరం, హైదరాబాద్




## పదేళ్లలో బడ్జెట్ ప్రాధాన్యాలు ఎలా ఉన్నాయి?

ఫిబ్రవరి 1.. ఆదివారం నాడు కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్.. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. స్వాతంత్ర్యానంతరం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గత పదేళ్లలో బడ్జెట్ ప్రాధాన్యాల్లో భారీ మార్పులొచ్చాయి. తొలి దశలో అనగా 2016 కాలంలో సంక్షేమ పథకాలు, గ్రామీణ అభివృద్ధి ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఆ తర్వాత రక్షణ, తయారీ రంగం, క్యాపిటల్ వ్యయం, మౌలిక వసతులు వంటి వాటివైపు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇక కరోనా తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోగా.. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేదిశగా ఖర్చులను పెంచింది ప్రభుత్వం. దీంతో గత ఐదేళ్లలో వ్యయానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. వీటిలో రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, డిఫెన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలగు రంగాలకు కేటాయింపులు పెద్దఎత్తున పెరిగాయి. మరోవైపు సంక్షేమ పథకాలు సహా సబ్సీడీపై ఖర్చులను నెమ్మదిగా నియంత్రించింది ప్రభుత్వం.ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రిటీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించినదానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే?వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన నిఉష కుటుంబంలో విషాదం..టికి..రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొమహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళిమైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి!

# 1 లక్ష మేర పడిపోయిన వెండి!

## 2 రోజుల్లో భారీ క్రాష్

బంగారం, వెండి ధరలు నిన్న, నేడు ఊహించని స్థాయిలో కుదుపునకు లోనయ్యాయి. ముఖ్యంగా కిలో వెండి ధర అటు అంతర్జాతీయ మార్కెట్‌లో.. ఇటు దేశీ మార్కెట్‌లో భారీ స్థాయిలో పడిపోయింది. స్పాట్ ధరలు, ఫ్యూచర్స్ ధరలు కూడా ఊహించని రీతిలో తగ్గాయి ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రిటీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించినదానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే?వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శు భవార్త.. ఉగాది నాటికి.. రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ




మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి! మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళిఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు! ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త.. స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రిటీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించిన దానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే? వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శు భవార్త.. ఉగాది నాటికి.. రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి! నగరాల్లో వెండి ధర సగటున ఏకంగా రూ.30 వేల మేర తగ్గి రూ.4 లక్షల దిగువకు చేరింది.




## ఆదివారం తెరుచుకోనున్న స్టాక్ మార్కెట్లు..

ఆదివారం (ఫిబ్రవరి 1) దేశీయ స్టాక్ ఎక్స్చేంజ్‌లు తెరుచుకోబోతున్నాయి. సాధారణంగా శని, ఆదివారాలు స్టాక్‌మార్కెట్లకు సెలవు. బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కావడంతో అదివారం అయినప్పటికీ ఫిబ్రవరి 1న స్టాక్ మార్కెట్లు పని చేయనున్నాయి ఆదివారం తెరుచుకోనున్న స్టాక్ మార్కెట్లు..ఆదివారం (ఫిబ్రవరి 1) దేశీయ స్టాక్ ఎక్స్చేంజ్‌లు తెరుచుకోబోతున్నాయి. సాధారణంగా శని, ఆదివారాలు స్టాక్‌మార్కెట్లకు సెలవు. బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కావడంతో అదివారం అయినప్పటికీ ఫిబ్రవరి 1న స్టాక్ మార్కెట్లు పని చేయనున్నాయి (ేశీఎ౧ ఝతీనెవ౦ శీజూవఱ శీఱ ూబఱఋఎ). సాధారణ రోజుల మాదిరిగానే ఉదయం 9:15 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకు మార్కెట్ కార్యకలాపాలు సాగుతాయిఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది:

## అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉందా..?

### అయితే ఈ లక్షణాన్ని గమనించండి..!



బరువును అదుపులో ఉంచుకోవడానికి, శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా మంది వాకింగ్ చేస్తూ ఉంటారు. వాకింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. సాధారణంగా మనం వాకింగ్ చేస్తున్నప్పుడు కాళ్లు, తొడలు, పిరుదులు వంటి భాగాల్లో నొప్పి వస్తూ ఉంటుంది. ఇది అడపాదడపా జరుగుతుంది. కొంత విశ్రాంతి తీసుకున్న తరువాత తగ్గిపోతుంది. కానీ వాకింగ్ చేసేటప్పుడు కాళ్ల నొప్పి ఎక్కువగా ఉండడం, విశ్రాంతి తీసుకున్న తరువాత కూడా తగ్గకపోవడం వంటి లక్షణాలు అధిక కొలెస్ట్రాల్ ను కూడా సూచిస్తాయని వైద్యులు తెలియజేస్తున్నారు

. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఎక్కువగా ఎటువంటి లక్షణాలు చూపించదు. వాకింగ్ చేసేటప్పుడు మన శరీరం కొన్ని లక్షణాలను చూపిస్తుంది.

కొలెస్ట్రాల్ అడ్డుపడితే..

ధమనుల్లో కొలెస్ట్రాల్ అడ్డుపడడం వల్ల నడిచిన ప్రతిసారి నొప్పితో పాటు వింత అనుభూతి కలుగుతుంది. ధమనుల్లో కొలెస్ట్రాల్ అడ్డుగా ఉండడం వల్ల నడిచేటప్పుడు ఆక్సిజన్ ఉన్న రక్తం సరిగ్గా సరఫరా అవ్వదు. దీంతో నడిచేటప్పుడు నొప్పితో పాటు కాళ్లు బరువుగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెట్లు ఎక్కడం కూడా కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలక్రమేణా రక్తప్రసరణ బలహీనపడుతుంది. కండరాలు కుచించుకుపోతాయి. కొంతకాలానికి నడవడం, నిలబడడం కూడా కష్టతరంగా మారుతుంది. అంతేకాకుండా నడిచిన తరువాత ఒక కాలు చల్లగా మరో కాలు వేడిగా ఉండడం వంటి లక్షణాలు కూడా ధమనుల్లో అధిక కొలెస్ట్రాల్ ను సూచిస్తాయి. నడిచిన తరువాత కాలు చల్లగా ఉండడం, కాలు రంగు మారడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. కాళ్లల్లో తిమ్మిర్లు, గుచ్చినట్లుగా ఉండడం..అలాగే నడిచేటప్పుడు కాళ్లు తిమ్మిర్లు రావడం, గుచ్చినట్టుగా ఉండడం కూడా ఒక సంకేతమే. నడిచేటప్పుడు నరాలకు ఆక్సిజన్ తో కూడిన రక్తం నిరంతరం సరఫరా అవ్వాలి.

## మనం రోజూ పాటించే ఈ అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ఎలా దెబ్బ తీస్తాయో తెలుసా..?

మనం హాని కలిగించవు అనుకునే అనేక అంశాలు గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. మనకు హాని చేయవు అని అనిపించే అలవాట్లు మన ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతాయి. ఆహారం తీసుకునే విషయంలో మనం చేసే పొరపాట్లు, నిద్రించే సమయంలో చేసే పొరపాట్లు, మన దినచర్యలో మనం చేసే పొరపాట్లు మన గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కానీ ఈ అలవాట్లను మనం చాలా తేలికగా తీసుకుంటాం. ఈ అలవాట్ల కారణంగా మన గుండె ఆరోగ్యం దెబ్బతింటుందన్న సంగతి కూడా మనలో చాలా మందికి తెలియదు. మన రోజువారి అలవాట్లు అసలు మన గుండె ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తాయో.. ఇప్పుడు తెలుసుకుందాం.

నిద్ర..మన శరీరం, మనసు పనిచేయడానికి నిద్ర చాలా అవసరం. రోజూ తగినంత నిద్రించకపోవడం వల్ల రక్తపోటు, శరీర బరువు పెరగడం, మానసిక ప్రశాంతత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. రక్తపోటు పెరగడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక రోజూ తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. రోజుకు 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రపోవడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇక మారిన జీవనశైలి కారణంగా చాలా మంది రోజంతా కూర్చోని ఉద్యోగాలు చేస్తున్నారు. కుర్చీలో అయినా, డ్రైవింగ్ సీట్ లో అయినా, సోఫాలో అయినా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల హృదయ ఆరోగ్యం దెబ్బతింటుంది. పగటిపూట ఎక్కువ సమయం కూర్చొనే వారిలో హృదయ సంబంధ వ్యాధులు ఎక్కువగా వస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక గుండె ఆరోగ్యం దెబ్బతినడానికి ఒత్తిడి కూడా ఒక ముఖ్యకారణం. ఒత్తిడి..దీర్ఘకాలిక ఒత్తిడి గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఒత్తిడి కారణంగా ఛాతిలో నొప్పి, మానసిక సమస్యలు, గుండె జబ్బులు, పేగుల ఆరోగ్యం దెబ్బతినడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. కనుక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. యోగా, శ్వాస వ్యాయామాలు, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా గుండె ఆరోగ్యం



మెరుగుపడుతుంది. అలాగే మన ఆహార అలవాట్లు కూడా గుండెపై ఒత్తిడి కలిగేలా చేస్తాయి. కెఫిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు, చక్కెర ఉండే ఆహారాలను తీసుకోవడంతో పాటు అల్పాహారాన్ని తీసుకోకపోవడం, వేగంగా భోజనం చేయడం వంటి అలవాట్లు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇతరుల ఆరోగ్యమేనా..?అంతేకాకుండా మనం ఎల్లప్పుడూ అందరి కోసం కాకుండా మన శరీర ఆరోగ్యం కోసం కూడా ఆలోచించాలి. కొందరు తమ ఆరోగ్యం కంటే ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచిస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యానికి గురి అవుతారు.

## విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్నారా..?

### అయితే ఏ సమయంలో వేసుకోవాలంటే..?

సూర్యరశ్మి విటమిన్ అని పిలువబడే విటమిన్ డి మన శరీరానికి ఎంతో అవసరం. ఎముకల ఆరోగ్యానికి, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో విటమిన్ డి ముఖ్య పాత్ర పోషిస్తుంది. మనలో చాలా మందికి విటమిన్ డి ప్రాధాన్యత తెలియడం వల్ల దీనిని క్యాప్సుల్స్ రూపంలో తీసుకుంటూ ఉంటారు. అయితే విటమిన్ డి ని తీసుకునే సమయాన్ని బట్టి దానిని మన శరీరం గ్రహించే విధానం, పయోగించుకునే విధానం కూడా మారతాయని వైద్యులు చెబుతున్నారు. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్. కనుక ఈ లక్షణం దానిని ఎలా, ఎప్పుడు తీసుకుంటున్నామో అనే అంశాలను కూడా ప్రభావితం చేస్తుంది. కొవ్వులు ఉన్న ఆహారంతో..కొవ్వు ఉన్న భోజనంతో విటమిన్ డి ని తీసుకోవడం వల్ల దీనిని శరీరం ఎక్కువగా గ్రహిస్తుంది. గుడ్లు, ఆలివ్ నూనె, అవకాడో, గింజలు వంటి మంచి కొవ్వులు ఉన్న ఆహారాలతో విటమిన్ డి ని తీసుకోవడం వల్ల దాన్ని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఖాళీ కడుపుతో విటమిన్ డిని తీసుకోవడం వల్ల శరీరం దానిని తక్కువగా గ్రహిస్తుంది, దాని ప్రయోజనాలు కూడా శరీరానికి పూర్తిగా అందవని వైద్యులు చెబుతున్నారు. అలాగే విటమిన్ డి ని తీసుకునే సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రాత్రి సమయంలో కంటే ఉదయం పూట విటమిన్ డిని తీసుకోవడం వల్ల అది మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఈ సమయంలో వేసుకోవాలి..నిద్రను నియంత్రించే హార్మోన్



మెలటోనిన్ తో విటమిన్ డి కలిసినప్పుడు శరీరం సిర్కాడియన్ లయలో మార్పులు వస్తాయి. దీంతో నిద్రకు ఆటంకం కలుగుతుంది. కనుక విటమిన్ డి ని ఉదయం పూట లేదా భోజన సమయంలో తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. అలాగే కాలక్రమేణా మనం తీసుకునే విటమిన్ డి స్థాయిలు కూడా పెరుగుతాయి.

## సంపాదకీయం

# బడ్జెట్ అంటేనే..
# పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్ధంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు.

# ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్‌గా కెవిన్ వాష్

**ట్రంప్ ప్రకటనతో అనూహ్య మార్పులు**
**బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం**





వాషింగ్టన్,జనవరి31 :తాజాగా బంగారం మరియు వెండి ధరలు అనూహ్యంగా పడిపోవడానికి కారణం కెవిన్ వాష్ అని ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు. ట్రంప్ ఆయనను ఫెడరల్ రిజర్వ్ తదుపరి ఛైర్మన్‌గా నామినేట్ చేయడంతో గ్లోబల్ మార్కెట్లు ఆందోళనకై గురయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ మాజీ గవర్నర్లు వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని మార్కెట్ ఇన్వెస్టర్లు బాగా తెలుసు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉన్నందున డాలర్ బలోపేతం ఎక్కువగా జరుగుతుందని అంచనా వేశాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు భయాందోళనకు లోనై బంగారం, వెండి అమ్మకాలను భారీగా పెంచారు, ఫలితంగా ధరలు కుప్పకూలిపోయాయి. గతంలో కూడా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్లు నామినేట్ అయ్యినప్పుడు బంగారం మరియు వెండి ధరల్లో మార్పులు నమోదయ్యాయి. సాధారణంగా, వడ్డీ రేట్లు పెరిగే సూచనలు వస్తే సౌకర్యవంతమైన ఇన్వెస్ట్‌మెంట్స్ పట్ల భయం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, భౌతిక ధాతువులకు దారిచూపే డిమాండ్ తగ్గిపోతుంది, తద్వారా మార్కెట్ ధరల్లో తగ్గుదల జరుగుతుంది. అంచనాలు, భవిష్యత్తు ధోరణులు మార్కెట్ విశ్లేషకులు, ఈ పరిస్థితి కొంతకాలం కొనసాగవచ్చు అని అంచనా వేస్తున్నారు. డాలర్ బలోపేతం పెరగడం, వడ్డీ రేట్లపై నష్ట భయం, అలాగే అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు బంగారం, వెండి ధరలకు ప్రభావం చూపుతాయి. ఇన్వెస్టర్లు సురక్షిత ఆస్తులపై దృష్టి సారిస్తే, ధరల పునరుద్ధరణ కొంత ఆలస్యమవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చీఫ్‌గా ఆ విభాగం మాజీ అధికారి కెవిన్ వార్ష్ (55)ను నామినేట్ చేస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుత చీఫ్ జెరోమ్ పావెల్ పదవీకాలం మేలో ముగియనుండగా.. ఈ స్థానంలో కెవిన్ రానున్నారు. 2017లో ఫెడ్ చీఫ్‌గా పావెల్‌ను ఎంపిక చేసుకున్న ట్రంప్.. వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడం లేదని ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంపై ట్రంప్ స్పందిస్తూ.. కెవిన్ తనకు చాలా ఏళ్లుగా తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఉత్తమ ఫెడ్ చీఫ్‌లలో ఒకరు కావడంలో సందేహం లేదన్నారు. ఆయన ఎప్పటికీ నిరాశపరచడని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు చేశారు. అయితే, అధ్యక్షుడి నియామకానికి సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది.ఫెడరల్ బోర్డు ఆఫ్ గవర్నర్స్‌లో కెవిన్ వార్ష్ 2006 నుంచి 2011 వరకు సభ్యుడిగా ఉన్నారు. 35 ఏళ్ల వయసులోనే ఆ బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ బిజినెస్ స్కూల్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

# జిహెచ్ఎంసి బడ్జెట్కు ఆమోదం




**రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన**
**ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం**

హైదరాబాద్,జనవరి31
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని

# సొంతింటి కల ఎలాగటూ లేదు

- **అద్దె వ్యవస్థలో అయినా మార్పులు ఆశించవచ్చా**
- **బడ్జెట్ లో వెసలుబాటుకు సామాన్యలు ఎదురుచూపు**

న్యూఢిల్లీ,జనవరి31 మన దేశంలో సొంత ఇల్లు కొనడం అనేది ఒక కల. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ రీత్యా ఒక నగరం నుండి మరో నగరానికి మారే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఇప్పుడు అందరి చూపు 'రెంటల్ హౌసింగ్' పై పడింది. రాబోతున్న బడ్జెట్ పై సామాన్యుల నుండి డెవలపర్ల వరకు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా అద్దె ఇళ్ల మార్కెట్ ను ఒక పద్ధతిలోకి తీసుకురావడానికి కేంద్రం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చగా మారింది. దీనికితోడు దేశంలో గృహనిర్మాణరంగ వ్యయం విపరీతంగా పెరిగింది. స్టీల్, సిమెంట్, ఇతర వస్తువుల ధరల కారణంగా సొంతింటి కల సామాన్యుడు నెరవేర్చుకోలేక పోతున్నాడు. దీంతో అద్దె ఇళ్లే గతవుతున్నాయి. ఈ అద్దెలు నగరాల్లో విపరీతంగా ఉంటున్నాయి. ప్రస్తుతం మన దేశంలో అద్దె ఇళ్ల మార్కెట్ అంతా అసంఘటితంగా ఉంది. దీనిని ఒక ప్రొఫెషనల్ బిజినెస్ గా మార్చాలని నిపుణులు కోరుతున్నారు. 'బిల్డ్-టు-రెంట్' ప్రాజెక్టు లకు బడ్జెట్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తారని బిల్డర్లు ఆశిస్తున్నారు. దీనివల్ల సామాన్యులకు తక్కువ ధరకే మంచి వసతులున్న ఇళ్లు లభిస్తాయి.

# సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

**కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు**
**సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన**



గజ్వేల్,జనవరి31 ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.



# పాకిస్థాన్‌పై వైభవ్ బదులు తీర్చుకుంటాడా?

అండర్-19 వరల్డ్ కప్ 2026లో అసలైన సమరానికి సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 1వ తేదీన క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే భారత్ వర్సెస్ పాకిస్థాన్ మహా సంగ్రామం జరగనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో అందరి కళ్లు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపైనే ఉన్నాయి. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికి వార్తల్లో నిలిచిన వైభవ్, ఈ మ్యాచ్‌లో చెలరేగితే భారత్‌కు విజయం నల్లేరుపై నడకే. అయితే పాకిస్థాన్‌పై వైభవ్‌కు ఉన్న గత రికార్డులు మాత్రం అంత ఆశాజనకంగాలేవు. ఈ నేపథ్యంలో పాత లెక్కలు సరిచేయడానికి వైభవ్ సిద్ధమవుతున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు పాకిస్థాన్‌పై మూడు అండర్-19 వన్డేలు ఆడాడు. అయితే ఈ మూడు మ్యాచ్‌ల్లో కలిపి అతను చేసిన పరుగులు కేవలం 32 మాత్రమే. సగటు కేవలం 10.66గా ఉంది. గత ఏడాది జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్ ఓడిపోయినప్పుడు, వైభవ్ చేసిన 26 పరుగులే పాకిస్థాన్‌పై అతని అత్యధిక స్కోరు. అంటే, ఒక స్టార్ బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వైభవ్‌కు పాక్ ఒక పెద్ద సవాలుగా మారింది. ఈసారి వరల్డ్ కప్ వేదికగా తనపై ఉన్న విమర్శలకు సమాధానం చెప్పడమే కాకుండా, తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకునేందుకు ఇది గొప్ప అవకాశం. పాకిస్థాన్‌ను ఓడించడం కేవలం ప్రతిష్టాత్మకమే కాదు, టెక్నికల్‌గా కూడా భారత్‌కు చాలా ముఖ్యం. రేపటి మ్యాచ్‌లో భారత్ గెలిస్తే, పాకిస్థాన్ టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్టే. ఈ మ్యాచ్ గురించి వైభవ్ సహచర ఆటగాళ్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు, దీపేష్ దేవేంద్రన్, హేనిల్ పటేల్ ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ ఆటగా పరిగణిస్తూనే, తమ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒత్తిడికి లోనుకాకుండా సహజ సిద్ధమైన ఆట ఆడటమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.



# గాయంతోనే జ్వెరెవ్‌ను చిత్తు చేసిన అల్కరాజ్!

మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో టెన్నిస్ ప్రపంచం ఓ అద్భుతమైన పోరాటాన్ని వీక్షించింది. టెన్నిస్ ఫ్యాన్స్ దశాబ్దాల పాటు గుర్తుంచుకునే అద్భుత ఘట్టం రోడ్ లేవర్ ఎరీనాలో ఆవిష్కృతమైంది. స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్, జర్మనీ దిగ్గజం అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య 5 గంటల పాటు సాగిన మెగా వార్‌లో అల్కరాజ్ విజేతగా నిలిచాడు. తొడ, నడుము గాయంతో విలవిల్లాడుతున్నా ఏ మాత్రం పట్టువదలకుండా పోరాడి తన కెరీర్లో మొదటిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్నాడు.మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో కార్లోస్ అల్కరాజ్ తీవ్రమైన నొప్పితో కోర్టులోనే కుప్పకూలాడు. ఆయనకు మెడికల్ టైమ్-అవుట్ ఇవ్వడంపై జ్వెరెవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. కండరాలు పట్టివేస్తే టైమ్-అవుట్ ఇవ్వకూడదనే నిబంధనను ఆయన గుర్తు చేశాడు. అయితే అల్కరాజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆట కాసేపు నిలిచిపోయింది.తొలి రెండు సెట్లను 6-4, 7-6(5)తో గెలుచుకున్న అల్కరాజ్‌కు, గాయం తర్వాత జ్వెరెవ్ గట్టి పోటీ ఇచ్చాడు. తర్వాతి రెండు సెట్లను టై-బ్రేకర్లలో గెలిచిన జ్వెరెవ్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఐదో సెట్‌లోనూ జ్వెరెవ్ 3-1తో ముందంజలో ఉన్నప్పుడు అల్కరాజ్ కథ ముగిసిందని అందరూ భావించారు.

# టీ౨౦ వరల్డ్ కప్ ప్రోమోలో పాకిస్థాన్‌ను ఒక రేంజ్‌లో ఆడుకున్న ఇండియా



క్రికెట్ ప్రపంచంలో ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గ్రౌండ్‌లో బాల్ పడకముందే సోషల్ మీడియాలో యుద్ధం మొదలైపోతుంది. ఇక మ్యాచ్ దగ్గరపడుతోందంటే చాలు.. ఇరు దేశాల ఫ్యాన్స్ మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. తాజాగా ఫిబ్రవరి 15న జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం స్టార్ స్పోర్ట్స్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట మంట పుట్టిస్తోంది.ఈ మధ్యకాలంలో యాడ్స్, ప్రోమోలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కాస్త ఓవర్ యాక్షన్ చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ టైమ్‌లో పాత గొడవలను గుర్తుచేస్తూ వాళ్ల వదిలిన వీడియోకి గట్టి కౌంటర్ పడింది. స్టార్ స్పోర్ట్స్ రిలీజ్ చేసిన లేటెస్ట్ టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో మన యూట్యూబర్ అభిషేక్ మల్హాన్ (ఫుక్రా ఇన్సాన్) పాకిస్థాన్ ఫ్యాన్‌ని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశాడు. మన జెర్సీలు వేసుకున్న ఫ్యాన్స్‌తో కలిసి అభిషేక్ వేసిన సెటైర్లు మామూలుగా లేవు. “ఇండియా మీద గెలవడం మీవల్ల కాదులే” అనేలా ఉన్న ఈ వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్థాన్ పాత “మౌకా” యాడ్స్‌కి ఇది పర్ఫెక్ట్ రివెంజ్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రోమోలో అంత కాన్ఫిడెన్స్ కనిపించడానికి కారణం లేకపోలేదు. రీసెంట్ రికార్డులు చూస్తే పాకిస్థాన్ పరిస్థితి దారుణంగా ఉంది. మొన్న జరిగిన ఆసియా కప్‌లో ఇండియా ఏకంగా మూడుసార్లు (గ్రూప్ స్టేజ్, సూపర్ 4, ఫైనల్ రౌండ్స్ కలుపుకొని) పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. గత 15 ఏళ్ల రికార్డ్స్ తీస్తే.. రెండు జట్ల మధ్య జరిగిన 32 మ్యాచ్‌ల్లో ఇండియా ఏకంగా 24 సార్లు గెలిచింది. ఎప్పుడో అరుదుగా, పొరపాటున పాకిస్థాన్ గెలిస్తే అది ‘అప్సెట్’ కింద లెక్కే తప్ప, వాళ్ల డామినేషన్ ఎక్కడా కనిపించడం లేదు.

ఆసియా కప్ గెలిచాక జరిగిన డ్రామా అంతా ఇంతా కాదు. పొలిటికల్ కారణాల వల్ల ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారుల చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి భారత క్రికెటర్లు ఇష్టపడలేదు.అందులో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ మొహ్సిన్ నక్వీ కూడా ఉండటంతో, డిప్లొమాటిక్ టెన్షన్స్ గ్రౌండ్‌లో కూడా క్లియర్‌గా కనిపించాయి. ఈ గొడవలన్నీ ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌ను మరింత సీరియస్‌గా మార్చేశాయి. వచ్చే నెల 15న జరగబోయే ఈ బిగ్ ఫైట్‌కి శ్రీలంకలోని కొలంబో వేదిక కానుంది. ‘హైబ్రిడ్ మోడల్’లో భాగంగా పాకిస్థాన్ ఇండియాకి రాకపోవడంతో, ఈ మ్యాచ్‌ను కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో నిర్వహిస్తున్నారు. దీంతో శ్రీలంక ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. దేశాధినేతలకు ఇచ్చే రేంజ్ సెక్యూరిటీని ప్లేయర్లకు కల్పిస్తున్నారు. ఎలైట్ కమాండోలు రౌండ్ ది క్లాక్ పహారా కాస్తున్నారు.ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నింటినీ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా చూడవచ్చు. అలాగే, జియో సినిమా , హాట్‌స్టార్ యాప్స్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 8న అహ్మదాబాద్‌లో జరగనుంది.

# ఆస్ట్రేలియా ఓపెన్ 2026 విజేతగా ఎలైనా రైబకినా

తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడిన రైబకినా ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలైనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-4, 4-6 తేడాతో ఐదో సీడ్ ఎలైనా రైబకినా చేతిలో ఓటమిపాలైంది. అద్వితీయమైన ప్రదర్శనతో వరల్డ్ నెంబర్ వన్ సబలెంకాకు షాకిచ్చిన ఎలైనా రైబకినా కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. ఓవరాల్‌గా ఎలైనా రైబకినాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్. అంతకుముందు వింబుల్డన్ 2022 టైటిల్ గెలిచింది. తాజా విజయంతో ఆస్ట్రేలియా ఓపెన్ 2023 ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదరైనా పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకుంది.ఆస్ట్రేలియా ఓపెనర్ 2026 విజేతగా నిలిచిన ఎలైనా రైబకినాకు రూ.25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో రైబకినా తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్ 3కి చేరుకోనుంది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు



ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎలెనా రైబకినా పై చేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక దశలో రైబకినా 0-3తో వెనుకంజలో నిలిచింది. దాంతో సబలెంకా విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ రైబకినా నేలకు కొట్టిన బంతిలా పుంజుకొని వరుస గేమ్‌లు గెలిచి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దాంతో నిర్ణయాత్మక మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అత్యంత ఉత్కంఠగా సాగిన ఈ సెట్‌లో రైబకినా వెనుకంజలో నిలిచినా.. పట్టు విడవకుండా పోరాడి 46 నిమిషాల్లో సెట్‌ను కైవసం చేసుకోవడంతో పాటు తొలి టైటిల్‌ను ముద్దాడింది.ఈ ఓటమిని తట్టుకోలేకపోయిన సబలెంకా తన సీట్లో కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చింది. మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ మ్యాచ్ చేజారడాన్ని ఆమె తట్టుకోలేక పోయింది. ఇప్పటి వరకు నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన సబలెంకా.. మరో నాలుగు ఫైనల్లో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ఒక సెట్ కూడా కోల్పోకుండా విజయాల పరంపర కొనసాగించిన సబలెంకాకు రైబికినా బ్రేక్ వేసింది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఛాంపియన్ అయిన జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన అమన్ ఖాన్





రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో సిక్సర్ల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక అదిరిపోయే శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే సీఎస్‌కే స్టార్ ఆల్ రౌండర్ అమన్ ఖాన్ తన ప్రతాపం చూపిస్తున్నాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పుదుచ్చేరి తరపున ఆడుతున్న ఈ 29 ఏళ్ల ఆటగాడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల మోత మోగిస్తూ విధ్వంసకర శతకాన్ని బాదాడు. రంజీ ట్రోఫీ 7వ రౌండ్ లో భాగంగా రాజస్థాన్, పుదుచ్చేరి జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో ఒక సంచలన ఇన్నింగ్స్ నమోదైంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ జట్టు కేవలం 168 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఇన్నింగ్స్ ప్రారంభించిన పుదుచ్చేరి జట్టుకు ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అమన్ ఖాన్ కొండంత అండగా నిలిచాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడ్డ అమన్, కేవలం 76 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మొత్తం 87 బంతులు ఎదుర్కొన్న అతను 118 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, ఏకంగా 10 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. ప్రస్తుత రంజీ సీజన్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ గా అమన్ ఖాన్ రికార్డు సృష్టించాడు. ఈ అద్భుతమైన ఫామ్ ఐపీఎల్ 2026 కి ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. ఐపీఎల్ 2026 వేలంలో సీఎస్‌కే ఇతడిని కేవలం రూ.40 లక్షల కనీస ధరకు దక్కించుకుంది. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన అమన్ ఖాన్, అప్పట్లో పెద్దగా రాణించలేకపోయాడు. కానీ ఈసారి ధోనీ సేనలో చేరాక అతని ఆట తీరు పూర్తిగా మారిపోయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, అమన్ ఖాన్ ప్రయాణం ఎప్పుడూ పూలబాటలా సాగలేదు. గత నెలలో విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఒక అత్యంత చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఆ మ్యాచ్‌లో 10 ఓవర్లు వేసిన అమన్ ఏకంగా 123 పరుగులు సమర్పించుకున్నాడు. పురుషుల లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలో ఒక బౌలర్ అత్యధిక పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి. ఆ చేదు జ్ఞాపకాన్ని మరిచిపోయేలా ఇప్పుడు రణజీల్లో బ్యాట్‌తో సమాధానం చెప్పడం అతని పట్టుదలకు నిదర్శనం. బౌలింగ్‌లో ధారాళంగా పరుగులు ఇస్తున్నాడన్న విమర్శలు ఉన్నప్పటికీ, బ్యాటింగ్‌లో అమన్ ఖాన్‌కు ఉన్న రా పవర్ అతడిని మ్యాచ్ విన్నర్‌గా మారుస్తోంది. ఫినిషర్‌గా ధోనీకి ఒక మంచి ఆప్షన్ దొరికినట్లేనని సీఎస్‌కే అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. పుదుచ్చేరి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 349 పరుగులు చేసి భారీ ఆధిక్యం సాధించడంలో అమన్ ఇన్నింగ్స్ కీలకంగా మారింది.

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా






భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లక పోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడి యాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు .కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది.

## శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

**తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా**



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు.
శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు.

## అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

**నటి శృతిహాసన్ భావోద్వేగం**



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

## చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

**తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు**



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు.



## నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

## మరోమారు జంటగా శివాజీ, లయ




నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com